

# నవభూమి

## జిల్లా అనుబంధం

05 నవంబర్,2024 మంగళవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


### నేటి బిసి కమిషన్ నిర్వహించనున్న బహిరంగ

# విచారణ వాయిదా

- ❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం కలెక్టరేట్ , నవభూమి, నవంబర్ 4 :** నేడు (మంగళవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి తెలంగాణ బిసి కమీషన్ నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల బహిరంగ విచారణ అనివార్య పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అట్టి విషయాన్ని తెలుపబడునని, ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల

# నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వండి

- ❑ రోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాల అభివృద్ధి
- ❑ ప్రకృతి ఆధారిత పర్యాటకానికి దోహదం
- ❑ అటవీ, పర్యావరణ ప్రభుత్వ కార్యదర్శి,
- ❑ అటవీ శాఖకి మంత్రి తుమ్మల లేఖ



**కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మంజూరైన రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ మంజూరు చేసిన ఎల్ డబ్ల్యూ ఈ (తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి) రోడ్ల నిర్మాణం పనులకు సంబంధించి వివరాలను లేఖలో పొందుపరిచారు. పెండింగ్ రోడ్ల పనులకు సంబంధించి ఆయా ప్రాంతాలలో అటవీ అనుమతులు మంజూరు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మారుమూల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వాన్ని పట్టుబట్టి ఈ నిధులు తీసుకొచ్చామని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అభివృద్ధికి అనవాలుగా నిలిచే రోడ్లతోనే జీవనగమనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా ఎల్ డబ్ల్యూ ఈ పథకంలో భాగంగా 2018లో ఫేజ్ 1,2 క్రింద , 2022లో ఫేస్ 3 కింద రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధుల కింద నిర్మాణం చేపట్టిన రోడ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కొన్ని పనులు అటవీ అనుమతులు రాక పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిపై దృష్టి సాధించాలని కోరారు. అభివృద్ధిని కాంక్షించే మీరు శరవేగంగా క్లియరెన్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాలలో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని వివరించారు. దీనికి తోడు మారుమూల ప్రాంతాలలో అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. రోడ్ల నిర్మాణం తోనే ప్రగతి బాటపడుతుందన్నారు. నిర్మాణం వలన అత్యవసర పరిస్థితుల్లో సైతం ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనికి తోడు ప్రకృతి సోయగాల మధ్య ప్రకృతి ఆధారిత వినోదాన్ని ప్రోత్సహించేందుకు సులభతరం అవుతుందన్నారు. ప్రధానంగా రహదారుల నిర్మాణంతో సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పర్యాటకాన్ని ప్రకృతిని ఆస్వాదించేందుకు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి తరలివస్తారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయంతో పాటు అభివృద్ధి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు అనేక అవకాశాలు మెరుగుపడతాయని రోడ్ల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని కోరారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో 68 రోడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వీటిలో 28 రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని 18 రోడ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని చెప్పారు. ఆరు రోడ్లు రిజెక్ట్ అయ్యాయన్నారు. ఇంకా 8 రోడ్లకు అటవీ శాఖ అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. భద్రాద్రి అభివృద్ధికి రోడ్ల ప్రాముఖ్యత ఎంతో ఉందని తక్షణమే రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల అటవీ పర్యావరణ శాఖ మంత్రి సురేఖను కోరారు.

### రూ.3 కోట్ల విలువ

# గంజాయి దహనం



**కొత్తగూడెం నవంబర్ 4,నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో నిల్వగల 1186 కేజీల గంజాయిని సోమవారం దగ్ధం చేశారు. దీని విలువ రూ.3 కోట్ల విలువ ఉంటుంది. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు కేసుల్లో పట్టుబడిన గంజాయిని తల్లాడ మండలంలోని గోపాల్ పేట్ దహన కేంద్రంలో గంజాయిని దగ్ధం చేయించారు. ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య, భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం సమక్షం లో గంజాయిని దగ్ధం చేయించారు. వీరిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.



### నాలుగేళ్లల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

# నిర్మించడమే లక్ష్యం

- ❑ అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
- ❑ 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత
- ❑ రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం,నవభూమి బ్యూరో, నవంబర్ 4:** అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,గడిచిన 10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహాజనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని, మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11 నెలలు కావస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష



రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనవాసి కళ్యాణ పరిషత్ విద్యాలయానికి 2 క్వింటాల బియ్యం వితరణ





**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో స్థానిక వనవాసి కళ్యాణ పరిషత్ విశ్వవిద్యాలయంలో విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థగా రెండు క్వింటాల బియ్యం వితరణ సహృదయులు మృదు స్వభావి సేవాభావం గలవారు కృషితో నాస్తి దుర్భిక్షం అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మే దయా హృదయుడు చిలంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం, కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని వారి ధర్మపత్ని అనంతలక్ష్మి కుమారులు కుమార్తెలు చిలంచర్ల కోటేశ్వరరావు సౌభాగ్య అనంత లక్ష్మి సాయి సబిత విజయ లక్ష్మి శివ ప్రసాద్, మనవళ్ళు మనవరాళ్లు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయమునకు రెండు క్వింటాల బియ్యం మును వితరణ గా నిలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా విద్యార్థులకు భోజనము స్వీట్స్ పండ్లు ఏర్పాటు చేశారు. దాతలు గత కొన్ని సంవత్సరాలుగా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం నందు విద్యనభ్యసింస్తున్న ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి గిరిజన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం కోసం తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు ప్రత్యేకమైన కృతజ్ఞతాభి వందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బివిఎస్ఎన్ నర్సింహరావు ( రిటైర్డ్ హెడ్మాస్టర్) ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న సహ కార్యదర్శి రామలక్ష్మణ్ ఉపాధ్యాక్షులు జవ్వాది మురళీకృష్ణ (సీనియర్ జర్నలిస్ట్) పాల్గొన్నారు

# సిఎంఆర్ అవినీతిలో రికవరీపై జాప్యమెందుకు...?

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం, నవభూమి నవంబర్ 4:** ఖమ్మంజిల్లాలో కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వ్యవహారంలో భారీ అవినీతి చోటు చేసుకుందని తప్పిదాలకు పాల్పడిన రైసు మిల్లు యజమానుల ఆస్తుల రికవరిలో ఎందుకు జాప్యం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రశ్నించారు. గత మూడేళ్లుగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సిఎంఆర్ రైస్ -విషయంలో కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని కొందరు అధికారులు ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున లంచాలు పుచ్చుకున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయన్నారు. విజిలెన్స్ దాడుల తర్వాత కొణిజర్ల మండలంలోని ఓ రైస్ -మిల్లుకు రూ.81 కోట్లు చెల్లించాలని అధికారులు ఆదేశించారని ఆ విషయంలో ఎందుకు గోప్యత ప్రదర్శిస్తున్నారని ప్రసాద్ ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కొందరు అధికారులకు ప్రత్యక్ష భాగస్వామ్యం ఉన్నప్పటికీ బదిలీలతో -సరి పెట్టారని మరి కొందరిపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని కొంత ఈ మొత్తం వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తం విషయాన్ని బహిర్గతం చేయాలని సిఎంఆర్ విషయంలో తప్పిదాలకు పాల్పడిన వారి ఆస్తులను జప్తు చేయాలని కోరారు. జప్తు నోటీసు ఇస్తున్నామని స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని జప్తు నోటీసును బహిర్గతం చేసిన అధికారులు తర్వాత పరిణామాలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల యజమానులు తమ మిల్లుల సామర్థ్యానికి మించి సిఎంఆర్ రూపంలో ధాన్యాన్ని తీసుకున్నారని ఇంత వరకు తిరిగి ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి సిపిఐ ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ కార్యాలయాల వద్ద ఆందోళన చేపడతామని అవసరమైతే ఎగవేతకు పాల్పడిన రైస్ మిల్లల వద్ద ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

■ డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్



**చింతకాని ,నవభూమి, అక్టోబర్ 4:** రాష్ట్రంలోని కార్మికులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రంలోని కార్మికుల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ లో ఎగుమతులు, దిగుమతుల స్టాక్ పాయింట్ ఏర్పడనున్న నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. మండలంలోని హమాలి కార్మికులకు న్యాయం జరిగేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పనిచేసే హమాలీ కార్మికులు మాత్రమే కల్పించేందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఐక్యతతో పనిచేసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కార్మిక సంఘాల నుండి 400 మంది కార్మికులు ఐఎన్టీయూసీ లో చేరడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి పువ్వాళ దుర్గాప్రసాద్ ఐ ఎన్ టి యు సి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ పందిళ్ళపల్లి హమాలి యూనియన్ మేస్త్రి మిరియాల నరసింహారావు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళను సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల్ గోవిందరావు, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, మదుపల్లి భాస్కర్, పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్ వంగూరి రమేష్ తూము కోటేశ్వరరావు గాదె రామారావు పోతురాజు శ్రీను, నెల్లూరు కోటి, కూరపాటి రాము తూము అంజయ్య , ఉసికెల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దళారుల వైపే ధాన్యం రైతుల మొగ్గు

■ ధర తక్కువే... అదే నయం అంటున్న రైతులు

■ తేమ శాతం చూడని వ్యాపారులు





**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 4 :** ధాన్యం రైతులు ధర తక్కువైనా అమ్మకాలకు దళారులకే జై కొడుతున్నారు. తేమ శాతం చూడకుండా కొనుగోలు చేస్తుండటంతో రైతులు ధాన్యం వారికే అమ్మేందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం రూ.500 రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే సన్న రకం వడ్లకు ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. ప్రైవేటు వ్యాపారులు రైతుల కళ్ళాల్లో నే ధాన్యం కొంటున్నారు. దీనివల్ల రైతుకు ధాన్యం రవాణా ఖర్చులతో పాటు, ఆరబెట్టే ఇబ్బందులు ఉండవు. యంత్రాలతో ధాన్యాన్ని కోయటం వలన వడ్లు గడ్డి వేరు పడుతున్నాయి. ఈ కారణంగా ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్మాలంటే యంత్రాలతో కోసిన ధాన్యాన్ని ఆర పెట్టాల్సి ఉంటుంది. ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన స్థలం రైతులకు ఉండదు. ధాన్యం కోతలు ప్రారంభమైన దగ్గర నుంచి వాతావరణం రైతులకు అనుకూలంగా లేదు. పగటిపూట ఎక్కువ సమయం ఆకాశం మెగావృతమై రోజులో ఒక్కసారైనా వర్షం జల్లులు వస్తున్నాయి. కొన్నిచోట్ల భారీ వర్షాలు పడుతున్నాయి. ధాన్యం తడిస్తే రంగు మారే అవకాశం ఉంటుందని కోసిన వెంటనే అమ్ముకునేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. 75 కేజీల బస్తా ధాన్యాన్ని 1450 నుంచి1600 వరకు వ్యాపారులు కొంటున్నారు. ప్రభుత్వాన్నించే ప్రోత్సాహకతతో కలుపుకుంటే సగటున క్వింటా ధాన్యానికి రైతుకు ఆరు వందల నుంచి నుంచి ఎనిమిది వందల వరకు నష్టపోతున్నట్టు తెలిసింది. ప్రభుత్వ నిబంధనలు కూడా కఠిన తరంగా ఉన్నాయి. తేమ తో పాటు తాలుశాతం, మట్టి పెళ్లలు ఉంటే రైతే తొలగించాల్సి ఉంటుంది. కొనుగోలు కేంద్రం దగ్గర ఇవి సాధ్యం కాదు. వ్యాపారులు ఇవేమీ చూడకుండా సందర్భాన్ని బట్టి ధర నిర్ణయిస్తూ కొనుగోలు చేయటం వలన రైతులు అటువైపే మొగ్గు చూపుతున్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం



**టేకులపల్లి నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారక సభలు జరుపుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రం టేకులపల్లిలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద మండల నాయకులు పంతులు అధ్యక్షతన పార్టీ టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి జెండా ఆవిష్కరించారు. డివిజన్ నాయకులు జరుపుల సుందర్, వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ మనదేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు పోవాలని, పేదల రాజ్యం రావాలని వారు అన్నారు. వడ్డీ నాగులకు వ్యతిరేకంగా, పేద ప్రజలకు అండగా నిలబడి పోడు భూములు కొట్టించారని, పోడు భూములకు పట్టాలు కొరకు ఎన్నో పోరాటాలు చేసి, పట్టాలు సాధించుకున్న ఘనమైన చరిత్ర అమరవీరులదని వారు అన్నారు. ప్రతి గ్రామంలో విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు, అన్ని రకాల సౌకర్యాలు కావాలని ఎన్నో పోరాటాలు చేశారని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరల కోసం అనేక పోరాటాలు చేశారని వారు కొనియాడారు.నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద విష సంస్కృతిని ప్రతి పల్లెటూర్లో ప్రవేశించే విధంగా సామ్రాజ్యవాదులకు మద్దతుగా ఉంటున్నారని, కార్మిక, కర్షక, రైతు చట్టాలను తుంగలో తొక్కి, కొత్త చట్టాలు ఏర్పాటు చేసి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెట్టే వ్యవహారం చేస్తుందని విమర్శించారు. అశ్లీల సినిమాలకు అనుమతులిచ్చి, మద్యం లైసెన్స్ లు ఇచ్చి యువతరాన్ని చెడగొడుతున్నారని వారు ఆవేదన చెందారు. ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమరవీరుల ఆశయ సాధన కోసం కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు, యువతి యువకులు పోరాడడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏనుటి నాగయ్య, బానోత్ లింగ, పాల్యా సీతారాములు, సుడిగాలి వెంకన్న, బానోతు జగ్యా, కాశీరాం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో బిజెపి క్రియాశీల సభ్యత్వ వేగవంతం: బైరెడ్డి



**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగమంతం చేయాలని చర్ల మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సభ్యతల అనుసరించి ప్రతి బూతు నుండి 200 సభ్యత్వాలు, ప్రతి బూతు అధ్యక్షులు సహకారంతో చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు లోకనాథం, రత్తయ్య, రామచంద్ర రావు, రమణ, సమ్మయ్య, రెడ్డి, రమేష్, చందు, గోపి, సుబ్బారావు, పొడియం జోగారావు, రాజు, బిజెపి ముఖ్య కార్యకర్తలు భారీగా అభిమానులు పాల్గొనడం జరిగినది.

# శివనామస్మరణతో మార్మోగిన, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం క్షేత్రం

**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 4 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రములో వెలిసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ దేవాలయ నిర్మాణ శైలి చాలా విశిష్టత ఉంది. గుడి యొక్క రూపం సాక్షాత్తూ పరమేశ్వరుడు రూపంలో ఉండడం విశేషం. అందువల్ల జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయంలో ప్రతి సోమవారం నాడు అన్నదానం నిర్వహిస్తున్నారు.






# వ్యవసాయ కమిషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్

**కామేపల్లి, నవభూమి,నవంబర్ 4 :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం హైదరాబాదులో వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించారు. రైతులకు మద్దతు ధర కల్పించే అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

# 330 రోజుల రేవంత్ పాలన... అమలు కాని హామీలు

- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ?
- రైతు భరోసా, వృద్ధుల పింఛన్ పెంపు లేనట్లే
- పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 4 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తో పాటు పిసిసి అధ్యక్షులు హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అధికార పీటమెక్కి 330 రోజులైనా అమలుకు నోచుకోవడం లేదని సోమవారం పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపికకు ప్రామాణికమైన తెల్ల రేషన్ కార్డులు అందించేందుకు ఇప్పటివరకు కార్యాచరణ రూపొందించలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని, పింఛన్ పథకాలకు అర్హులను ఎలా గుర్తిస్తారని భీమిరెడ్డి ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు పథకం మాత్రమే సంపూర్ణంగా అమలవుతుందన్నారు.రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అసంపూర్ణంగా అమలవుతున్నాయన్నారు. మహిళలకు రూ. 2500 పింఛన్ పథకం అమలు చేయలేదన్నారు. రైతు భరోసా ఊసే లేకుండా పోయిందన్నారు. వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12000, వృద్ధులకు



ఇస్తానన్న 4000 పెన్షన్ ప్రభుత్వ అధినేతలు మర్చిపోయినట్టున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలు నగదు తో పాటు గ్రాము బంగారం ఇస్తానన్న హామీ అమలు కావటం లేదన్నారు ప్రధానంగా ఆరు హామీలు ఇచ్చారని, 400 వరకు ఉప హామీలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందన్నారు . అభయ హస్తం మొండి హస్తంగా మారిందన్నారు.అవినీతి అశ్రిత పక్షపాతం పెరిగాయని విమర్శించారు. గ్రామాల్లో ఉప ఎమ్మెల్యేల పెత్తనం ఎక్కువైందన్నారు. ప్రతి చిన్న విషయంలోనూ అధికార పార్టీ నేతల జోక్యం పెరిగిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పనులు జరగడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రేషన్ కార్డులు ఇచ్చారని, కెసిఆర్ దశాబ్దకాల పాలనలో కొత్తగా 46 వేల తెల్ల రేషన్ కార్డు ఇచ్చారన్నారు. కాం గ్రెస్ పార్టీ కూడా రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచన చేయటం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు కాలేదన్నారు. నిర్మాణ పనులు ఎవరు పర్యవేక్షిస్తారో ఇంతవరకు ప్రభుత్వం వెల్లడించడం లేదన్నారు.. పాలన పరిస్థితుల్లో మార్పులు రావాలని ఆయన కోరారు.

# చర్ల క్రాంతిపురంలో ఆదివాసి గ్రామాల్లో పాఠశాలు నిర్మించాలి

- ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేత

**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదివాసి గ్రామాలైన రాజయ్య నగర్ గ్రామం, క్రాంతి పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని మూల ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మూలా ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు 30 సంవత్సరాలుగా ఈ గ్రామంలో నివాసం ఉంటున్నామని, అడివిని ఆధారం చేసుకొని బ్రతుకుతూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ రెండు గ్రామాల పరిధిలో బడికి వెళ్లడానికి అర్హత కలిగినటువంటి విద్యార్థులు సరిపడా ఉన్నారని, అయినప్పటికీ కూడా ఇక్కడ ప్రాథమిక బడి ప్రభుత్వం నిర్మించలేదని అన్నారు. దాని కారణంగా ఇక్కడ విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర పంచాయతీలోని బడికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఆ సందర్భంలో విద్యార్థులు అనేక రకాల ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కుక్కలని ప్రధాన రహదారిపై జరిగే ప్రమాదాలని, పిల్లలు దారి తప్పిపోవడం లాంటి ప్రమాదాలు జరుగుతాయని,



జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ భయంతోటే చదివించాలని కోరుకున్న తల్లిదండ్రులు బడికి పంపించడం లేదని దాని కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. కావున పెద్ద మనసుతోటి అధికారులు ఈ సమస్యని అర్థం చేసుకొని ఈ ఈ రెండు గ్రామాలలో కలిపి ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో ఆదివాసి విద్యార్థులకు బడిని చదువుని చేరువ చేయాలని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాయమ్మ, రమేష్, జములు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏలకు శ్రీనిధి ప్రోత్సాహకాలు ఇవ్వాలి

- కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి
- సిఐటియు డిమాండ్

**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఐకెపి వివోఏ లకు శ్రీనిధి ప్రోత్సాహకాలను ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దశలవారి పోరాటాల్లో భాగంగా తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చర్ల ఐకెపి ఎపిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు ఇరుప అనురాధ మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగి సంవత్సరం కావస్తున్నప్పటికీ ఐకెపి వివోలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని తెలిపారు. ఎన్నికల ముందు అనేక రకాల హామీలను ఇచ్చి కార్మికుల ఓట్లు పొందిన ప్రభుత్వం ఇప్పుడు కార్మిక సమస్యల పరిష్కారం పట్ల అంటి ముట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజల నుంచి పొదుపు సేకరించడంలో, పొదుపు గ్రూపుల నిర్వహణలో ఐకెపి వివో ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం,కనీసవేతనాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పోరాటాలను నిర్వహిస్తామని




తెలిపారు.ప్రభుత్వంస్పందించకపోతే గత ప్రభుత్వంలో చేసిన విధంగానే సమ్మె కూడా చేయటానికి సిద్ధంగా ఉన్నామని ఐకెపి వివో ఏల సంఘం పేర్కొన్నది ధర్నా అనంతరం మండల ఐకెపి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఐకెపి వివోఏ (వాట్ ఎవర్) సంఘం మండల నాయకులు పాయం రవి మీనా, కొమరయ్య, దుర్గార్జున్ సుధా, భవాని, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో పాయం రవి ఐకెపివివోఏ ఉద్యోగుల సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ నూతన కమిటీ ఎన్నిక



**గుండాల నవంబర్ 4 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో తుడుందెబ్బ జిల్లా మహాసభలు జరిగాయి. అందులో భాగంగా గుండాల మండల మండల నూతన కమిటీ ఎన్నుకోటం జరిగింది. ఈ కార్యక్రమం వజ్జా ఎర్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ నూతన కమిటీకి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పూనం శ్రీనివాస్, కార్యదర్శి మోకాళ్ళ కన్నయ్య, దుర్గారపు వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణభాకా ఇసం సంభయ కిషన్ రావు, కల్తి మల్లయ్య పాల్గొన్నారు. నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. మండల అధ్యక్షులు గోవింద నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి మోకాల మహేందర్, ఉపాధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, కుంజ సత్యం, కోశాధికారి జవాజి జోషి, కిరణ్, ఈసం సారయ్య, ఈసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో గిరిజనేతరుల కుల గణన చేయద్దు

**గుండాల నవంబర్ 4 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా ఉంటే వ్యతిరేకిస్తాం అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు విసి దొర అన్నారు. ఏజన్సీలోకి వలస వచ్చిన గిరిజనేతరుల కుల గణను ఆదివాసీ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఏజెన్సీ లో గిరిజనేతరుల కుల గణనను చేపట్టొద్దని అన్నారు

# పంట నష్ట సాయం అందిన రైతుల వివరాలను వెల్లడించాలి

### ప్రజావాణిలో అధికారులకు వినతి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు ఏలూరి పూర్ణచంద్రరావు



**బోనకల్, నవభూమి, నవంబర్ 04:** పంట నష్టసాయం పరిహాసమైందని, సాయం పొందిన రైతుల వివరాలను వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర సంఘం (ఏఐకెఎస్) మండల అధ్యక్షులు ఏలూరి పూర్ణచంద్రరావు ప్రజావాణిలో అధికారులను సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారసాయం అందించందన్నారు. ఏఓ, ఏఈఓలు సమగ్ర పంట నష్ట సర్వేలో వ్యవసాయ భూమి లేనివారిని, వరి పంట సాగు చేయని వారిని, 10 కుంటల భూమిని ఎకరం భూమిగా చూపి ఎంపిక చేసి పంట నష్ట సాయం అందించందన్నారు. వ్యవసాయ కార్యాలయం వద్ద పలు సార్లు ధర్నా చేశామని, కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపామని అన్నారు. అయినప్పటికీ నష్ట పరిహారసాయం పొందిన రైతుల వివరాలను వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజావాణి అధికారులు స్పందించి వ్యవసాయ అధికారుల నుంచి పంట నష్ట సాయం పొందిన వివరాలను వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతు సంఘం మండల నాయకులు కొంగర కృష్ణయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యం వికటించి ఓ బాలిక మృతి

**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఆర్ఎంపి వైద్యుడు నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చర్ల మండలంలో సి ఆర్ కాలనీ కి చెందిన ప్రవళిక ఇంటర్ మొదట సంవత్సరం చదువుతుంది. రెండు రోజులుగా జ్వరం వస్తుందని తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపి వైద్యుడు దగ్గరికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లగా వైద్యుడు చేసిన వైద్యం వికటించి ప్రవళిక పరిస్థితి విషమించడంతో హుటాహుటిన భద్రాచలం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ప్రవళిక పరిస్థితి విషమించినట్టు ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. అసలు చర్ల మండలంలో ఎదిర గ్రామానికి చెందిన ఒక వివాహిత డెంగ్యూ జ్వరంతో స్థానిక ఆర్ఎంపి వైద్యుడు దగ్గర ట్రీట్మెంట్ తీసుకుంటుండగా చనిపోయింది. గుట్టు చప్పుడు కాకుండా ఆ వైద్యుడు కుటుంబ సభ్యులతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకొని మృతదేహాన్ని బంధువులకు అప్పగించిన సంఘటన చర్ల మండలం గత నెలలో చోటు చేసుకుంది. ఇలా వరుస ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో బంక్ ఏరియా ప్రాంతంలో మెడికల్ షాప్, అందులోనే వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి వైద్యుడు. ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఇంకా ఎంత మంది అమాయక ప్రజల్ని ఈ ఆర్ఎంపీ చేతులలో చనిపోవాలో ఉన్నత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం తీసుకున్న అంతంత మాత్రం ఉన్న పైపై మెరుగులు దిద్దడం హెచ్చరికలు లేకపోవడం ఇక్కడ ఆర్ఎంపీలకు



ఇష్టానుసారంగా చికిత్స చేస్తుండటంతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి ఇటువంటి ఘటనలను గుర్తుంచుకొని ఉన్నత అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వైద్యో నారాయణ హరి అని అంటారా ఆర్ఎంపీ రూపంలో యమదొరమరాజు వేషంలో హలా వచ్చి ఇలా ప్రాణాలు ప్రాణాలు తీసుకుపోతుంటే ఉన్నతాధికారులు నిద్ర లేదు ఎందుకు. ఇంకా ఎన్ని ప్రాణాలు పోవాలని కుటుంబ సభ్యులు ప్రజలు ఉన్నతాధికారులను కోరుచున్నారు.

# 8న కాచనపల్లిలో అమరవీరుల వర్ధంతి సభ

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి నరేష్





**గుండాల నవంబర్ 4 నవభూమి:** 1991 మే 29న గుండాల మండలం కాచినపల్లి గ్రామంలో దగ్గర ఎన్కౌంటర్ పేరుతో హత్యగావించబడిన కోటన్న, నంబూరి సీతారామారావు, నోముల పరశురాములు, సుసేన, చింతా లక్ష్మిలను స్మరించుకుంటూ ఈ నెల 8వ తేదీన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల, ఆళ్లపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో కాచనపల్లి గ్రామంలో జరిగే వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గుండాల మండల కార్యదర్శి అరేం నరేష్, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి పిలుపునిచ్చారు. సోమవారం కొడవటంచ, యాపలగడ్డ గ్రామలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అనేకమంది తమమూల్యమైన ప్రాణాలు అర్పించారని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జరిగే అమరవీరుల వర్ధంతి సభల సందర్భంగా మండలంలో గ్రామ గ్రామాన అమరులను స్మరించుకుంటూ అమరులకు ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు వజ్జ ఎర్రయ్య, ఈసం కృష్ణన్న, ఈసం మల్లయ్య, పటేల్ యానయ్య, వజ్జ మంగయ్య, ఈసం కృష్ణ, ఈసం రమేష్, ఆరెం రామారావు, ఆరెం సమ్మయ్య, ఈసం ఆనంద్, చీమల సుందర్రావు, చీమల వసంతారావు, ఈసం బాబు, ఈసం రామచంద్రయ్య, ఈసం సాంబారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**అశ్వారావుపేట రూరల్ నవంబర్ 4 నవభూమి:** అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అశ్వారావుపేట లో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో వైద్యాధికారి రాందాస్ నాయక్ తన సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం ఉన్న ఇద్దరు విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ టెస్ట్ నిర్వహించారు. అందరికీ నెగెటివ్ ఫలితాలు వచ్చాయి. వివిధ రకాల రుగ్మతలకు ఉచితంగా మందులు అందజేశారు. జ్వరంతో ఉన్న వారికి రాడికల్ చికిత్సలు చేసారు. ఎవరికీ మలేరియా లేదు అని ఫలితాలు వచ్చాయి. శీతాకాలంలో సాధారణంగా వచ్చే జలుబు, జ్వరాలు అని, ఈ శీతాకాలంలో ఉదయం మంచు ఉంటున్న కారణంగా జలుబు, పొడి దగ్గు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని,



జ్వరం వస్తే వెంటనే ఆశాను కానీ, హెల్త్ అసిస్టెంట్ ను కానీ, ఎ ఎన్ ఎం ను కానే సంప్రదించి, తగు సలహా పొందాలని వైద్యుడు సూచించారు. అనంతరం పాఠశాలలో స్టార్ రూం, కిచెన్ రూం లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏ ఎన్ ఎం జ్యోతి, స్టాఫ్ నర్సు జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్ నిరోషా, ఆశా ల విష్ణు కుమారి, ఝాన్సి పాల్గొన్నారు.

# సిఎంఆర్ అవినీతిలో రికవరీపై జాప్యమెందుకు...?

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్4:** ఖమ్మం జిల్లాలో కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వ్యవహారంలో భారీ అవినీతి చోటు చేసుకుందని తప్పిదాలకు పాల్పడిన రైసు మిల్లు యజమానుల ఆస్తుల రికవరిలో ఎందుకు జాప్యం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రశ్నించారు. గత మూడేళ్లుగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సిఎంఆర్ రైస్ -విషయంలో కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని కొందరు అధికారులు ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున లంచాలు పుచ్చుకున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయన్నారు. విజిలెన్స్ దాడుల తర్వాత కొణిజర్ల మండలంలోని ఓ రైస్ -మిల్లుకు రూ.81 కోట్లు చెల్లించాలని అధికారులు ఆదేశించారని ఆ విషయంలో ఎందుకు గోప్యత ప్రదర్శిస్తున్నారని ప్రసాద్ ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కొందరు అధికారులకు ప్రత్యక్ష భాగస్వామ్యం ఉన్నప్పటికీ బదిలీలతో -సరి పెట్టారని మరి కొందరిపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని కొంత ఈ మొత్తం వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తం విషయాన్ని బహిర్గతం చేయాలని సిఎంఆర్ విషయంలో తప్పిదాలకు పాల్పడిన వారి ఆస్తులను జప్తు చేయాలని కోరారు. జప్తు నోటీసు ఇస్తున్నామని స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని జప్తు నోటీసును బహిర్గతం చేసిన అధికారులు తర్వాత పరిణామాలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల యజమానులు తమ మిల్లుల సామర్థ్యానికి మించి సిఎంఆర్ రూపంలో ధాన్యాన్ని తీసుకున్నారని ఇంత వరకు తిరిగి ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి సిపిఐ ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ కార్యాలయాల వద్ద ఆందోళన చేపడతామని అవసరమైతే ఎగవేతకు పాల్పడిన రైస్ మిల్లల వద్ద ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం లోని లక్ష్మిపురం గ్రామం లో గల అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నదనీ, 2024-25 సం"లో పత్తి క్వింటాకు 7,521 రూ"లు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేస్తున్నదన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కొత్వా ల శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## సింధు లిపిని 100 సంవత్సరాలుగా

# ప్రపంచంలో ఎవరు చదవలేక పోయారు

- మా దగ్గర ఉన్న తాల పత్రాల ఆధారంగా సింధు లిపిపై డిక్షనరీని చదివే పద్ధతిని కనుగొన్నాం
- రాఖీ గరిని పూర్తిగా అండర్ గ్రౌండ్‌లో నిర్మించింది కోయ రాజులు
- డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ విశ్లేషణ







**గుండాల నవంబర్ 4 నవభూమి:** ఉత్తర కాండ లో 3వ గొట్టు మూలంపై పరిశోధన పూర్తి చేసుకున్న సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ, ఇండిజినస్ పరిశోధన బృందం నవంబర్ 3న సింధులోయ నాగరికతలో ముఖ్యమైన పట్టణం గగ్గర్ నధి ఒడ్డున ఉన్నరాఖి ఘరీ ని ప్రత్యక్ష పరిశోధన చేయటం జరిగింది. 80 హెక్టార్ల నుండి 100 హెక్టార్ల స్థలంలో ఉన్న ఈ ప్రదేశంలో 7 అండర్ గ్రౌండ్ స్లాట్స్ ఉన్నాయి. అన్ని సింధు నాగరికత నగరాలు భూమిపైన ఉంటే ఇది మాత్రం భూమి లోపల ఏర్పాటు చేసారు. దానిని బృందం సూక్ష్మ స్థాయిలో పరిశోధన జరిపి అనేక విషయాలు బయటికి తీసుకు రావడం జరిగింది. ఈ నగరం పూర్వం ఆదిమానవులు కొండ గృహాల్లో సమూహాలుగా ఎలా నివాసం యున్నారు అని తెలిపేలా భూమిలోన నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. లోన ఒక గది ఒక వ్యక్తి పడుకునేల ఉండి అకడి నుండి ఇంకొక స్థలానికి పోవడానికి దారులు చిన్న పిల్లల లకు ప్రత్యేక రూం లు అవి కూడా కొన్ని దీర్ఘ చతురస్ర ఆకారంలో ఉన్నాయి. చతురస్ర ఆకారంలో కొన్ని, అందులో నివాసం ఉన్నట్టు కుండలు ఉన్నాయి. పొయ్యి కూడా వంట చేసుకున్నట్టు వంట గదులు, లొన్న ఇటుకలతో బావి ఏర్పాటు చేసి ఉంది ఒక కొత్త పద్ధతిలో నగర నిర్మాణం ఉంది. ఇంకా త్రవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇందులో ఇంకా కొన్ని ఆస్తి పంజరాలు కూడా నేటికీ ఉన్నాయి ఇవన్నీ నాటి ఆర్యులు ఈ సింధు రాజ్యాలు ఆక్రమణ చేసి ఇక్కడ ప్రజలను ఊచ కోత కోసి ఇందులోనే పాతి పెట్టిన సందర్భం ఇక్కడ మనకు స్పష్టంగా కనపడింది సింధు లోయ నాగరికత పై ఆర్యుల ఆక్రమణ జరిగిన క్రమంలో అనేక రాజ్యాలకు నిప్పు పెట్టి సజీవ దహనం చేసారు. ఊచ కోత కోసారు అందుకే కోయ రాజులు వారి మూలలతో గోదావరి లోయ వైపు కి వలస వచ్చారు అని అన్నారు. నాడు చనిపోయిన శవలకు శవ దహనం కూడా చేయలేదు కాబట్టే నేడు ఇందులో ఆస్తి పంజరాలుగా మిగిలిన విషయాన్ని పరిశోధన బృందం వెల్లడించింది. ఇంకా త్రవ్వకాలు కొనసాగుతున్నాయి అని రాఖి గరి తో పాటు సింధు నాగరికత కోయ నాగరికత అని నిర్ధారణ చేయటం మా మా లక్ష్యం అని అన్నారు. సింధు నాగరికతని ఆర్య నాగరికతగా ప్రచారం చేస్తున్నారని ఆర్యులది అయితే ఈరోజు వరకు సంస్కృతం లో వేద పండితులు ఎందుకు ఈ లిపి నీ డి కోడ్ చేయలేదు అని ప్రశ్నించారు. సింధు లిపి నీ చదవాలి అంటే కోయ బాషా తో లాటి మౌఖిక సాహిత్యం పురాతన చరిత్ర,3 నుండి 7 గట్ల ఏర్పాటు చరిత్ర తెలిస్తే తప్ప సాధ్యం కాదు అన్నారు. సింధు లిపి నీ చదివే పద్ధతి కోసం ప్రత్యేక డిక్షనరీ కూడా తాల పాత్ర గ్రంథాల ఆధారంగా బుగ్గ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మా పరిశోధన కేంద్రం తయారు తయారు చేసిందని, ఆ డిక్షనరీ ఆధారంగా చదవ వచ్చు అన్నారు. సింధు లిపి పై పరిశోధనలు కొనసాగించనున్నట్లు తెలిపారు, కోయ గోండు లు అణగారికులు కాదని ఈ భూ మండలం పై ఉన్న మొదటి నాగరికత లు ఈజిప్ట్, మెసపట టోనియ, కన్న గొప్ప నాగరికత సింధు నాగరికత వారసులు అని అన్నారు
ఈ పరిశోధనలో డైరెక్టర్ కాక నరసింహరావు, కాక నవ్య, కొమరం ధనలక్ష్మి, ఇర్ప ప్రభాకర్, చర్ప రాజు, కుంజ కృష్ణ ప్రసాద్, పాయం పూర్ణ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- 18వ డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్4:** సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 75 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రెయిన్ల పై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదల కు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా. పి. శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

**పీఏసీఎస్ అధ్యక్షులు సీ.హెచ్ సత్యనారాయణ**



**అశ్వారావుపేట టౌన్ నవంబర్ 4 నవభూమి:** ఖరీఫ్ 2024 - 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లిస్తూ సన్న, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసామని అశ్వారావుపేట పీఏసీఎస్ అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ సోమవారం తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అశ్వారావుపేట పరిధిలోని అశ్వారావుపేట, ఊట్లపల్లి, జమ్మి గూడెం, మద్ది కొండ, అచ్యుతాపురంలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసామని, ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాళ్ల కు రూ.2320 లకు కొనుగోలు చేస్తామని, సన్న రకం ఒక క్వింటాలు కు బోనస్ గా రూ.500 లు, అలాగే దొడ్డు రకం ధాన్యానికి రూ.2300 లు చెల్లిస్తామని, ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి న్యూడెమోక్రసీ మధు వినతిపత్రం



**ఇల్లెందు టౌన్ నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నారాయణపురం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు రిజర్వాయర్ లోకి మళ్ళించి భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని, ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపచేసి నూతన రుణాలు ఇవ్వాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

ఈ ప్రజా సమస్యలతో పాటు ఆదివాసి ముద్దుబిడ్డ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అమరుడు పూనెం లింగన్న స్మారక స్థూపాన్ని గుండాల మండలం రోళ్లగడ్డలో నిర్మించాలని లింగన్న అభిమానులు, ప్రజలు మొదలు పెట్టారని, కానీ పోలీసులు స్తూప నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, మంత్రి చొరవ తీసుకొని లింగన్న స్థూపం నిర్మాణానికి అనుమతిని ఇప్పించాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన మంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుందని, పై సమస్యలన్నీ పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం
- రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు
- పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి
- పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్ష







**కూసుమంచి, నవభూమి,నవంబర్ 4:** రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని,పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని, అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

# బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

- రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకుల డిమాండ్



**బోనకల్, నవభూమి, నవంబర్ 04:** బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ఎన్ఎస్ పి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీమియా, సిపిఎం గ్రామ నాయకులు దూబ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ గ్రామ నాయకులు దొప్ప ప్రసాద్ లు మాట్లాడుతూ.. ముష్టికుంట్ల సమీపం లోని బ్రాంచ్ కెనాల్ పై ఉన్న డ్రాప్ ను మూడవ లైను పనుల సౌకర్యార్థం రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు రైతులను, ఎన్ఎస్పీ అధికారులను సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా కూలగొట్టారని ఆరోపించారు. ఇప్పటికే ముష్టికుంట్ల, నాగులవంచ, రామాపురం గ్రామాల వ్యవసాయ భూములలో మొక్కజొన్న సాగుకు రైతులు సన్నద్ధమయ్యారన్నారు. కెనాల్ డ్రాప్ ద్వారా 800 ఎకరాల భూమి సాగు ఆధారపడి ఉందని, నీరు అందకపోతే 500 మంది రైతులు నష్టపోతారన్నారు. ఎన్ఎస్పీ అధికారులకు గతంలో వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కారించాలని కోరామని, సంవత్సరం అవుతున్నా నేటికి సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని అనేక సార్లు ఎన్ఎస్పీ కార్యాలయం చుట్టూ తిరిగామని, రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు డ్రాప్ నుతొలగించారు కావునా ఆ సమస్య వారే పరిష్కరించాలని ఎన్ఎస్పీ అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారని అన్నారు. దీంతో రైతువేదికలోని ప్రజావాణి కార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని బైఠాయించి నిరసన తెలిపామని రైతులు, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల రైతు సంఘాలు, రాజకీయ పార్టీలతో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, కాంగ్రెస్ మండల నాయకులు షేక్ ముస్తాఫా, సిపిఎం నాయకులు షేక్ ఖాసీం, కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ చాంద్ పాషా, రైతులు బంధం వెంకన్న, షేక్ ముస్తాఫా, దారగాని రామారావు, పర్సగాని గోవర్దన్, జానపాటి నాగేశ్వరరావు, గోద అదినారాయణ, బంధం వేణు, తూటుపల్లి రాధాకృష్ణ, దొప్ప ఉమామహేశ్వరరావు, షేక్ అబ్దుల్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ హెూటల్స్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి జి.భానుమతి







**కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్ లొ భాగంగ సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెం లోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న రెసిడెన్షియన్స్ హెూటల్స్, లాడ్జిను ఆకస్మిక తనికి నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనికిలో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న బిఎన్ఆర్‌కి పూర్వ విద్యార్థులు అభినందనలు

**బూర్గంపాడు నవంబర్ 4 నవభూమి:** బూర్గంపాడు వివిధరంగాలలో నిష్ణాతులైన వారికి గాడ్ సన్ హెూలీ స్పిరిట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయస్థాయిలో నేడు డాక్టరేట్ పురస్కారాన్ని హైదరాబాద్ లో ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. ఈ 2023-2024 లో ప్రతిష్ఠాత్మక మైన ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ను, 204-25 సంవత్సరం లో ఉత్తమ ఉపాధ్యాయులుగా గురుబ్రహ్మ అవార్డును, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బంగారు నందిఅవార్డు అందుకున్న బి ఎన్ ఆర్ నేడు అంతర్జాతీయస్థాయిలో గౌరవ డాక్టరేట్ పురస్కారాని కి కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి యన్ ఆర్ ని ఎంపిక చేయడం మాకెంతో సంతోషంగా ఉంది. సారపాక కీర్తి పతాకాన్ని రాష్ట్ర నలుమూలల ఎగురవేసిన ప్రముఖ విద్యా వక్త, విద్యా విశారద బి యన్ ఆర్ ఏజెన్సీ ప్రాంతంలో విద్యారంగంలో విశేష కృషి చేసి విరామమెరుగని సారధివై మీ ఆలోచన ఒక వేగం గా మీ మాట వర్షించే మేఘంగా చేస్తూ ఎన్నో విజయాలకు వారధి యై ప్రయత్నిస్తే ప్రతివిద్యార్థి ప్రతిభా వంతులే అంటూ వేలాది మంది విద్యార్థుల ఉన్నతికి మార్గదర్శి అయిన మహెూన్నత వ్యక్తి గా త్రిదశాబ్దాల కృషీవలుడై ఘనతను సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఘన కీర్తిని పొంది అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు ను నేడు ఎందరో అతిరథ మహారథుల చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా మా బ్రిలియంట్ మా స్టార్ బి యన్ ఆర్ మున్ముందు కూడా ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని ఆనందిస్తూ ఆకాంక్షిస్తూ ప్రేమతో మీకు మా సుమధుర మందార మాలలతో అభినందనలు తెలియజేస్తున్న బ్రిలియంట్ పూర్వ విద్యార్థులు నెమ్మికంటి రమేష్, ఇమ్మడి మనోజ్, గొల్లపూడి శ్రీ రామ్, సయ్యద్ ఆఫ్రొజ్ ఫాజిల్ తదితరులు



## శ్రీనిధి రుణాలకు భీమ సౌకర్యాన్ని కల్పించి

# మహిళల కుటుంబాలకు భరోసా ఇవ్వాలి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీనిధి రుణాలకు భీమా, ప్రమాద భీమా కల్పించడం ద్వారా మహిళలకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని డీపీఎం, ఏపీఎంలు, సీసీల కు శ్రీనిధి రుణాల పై ప్రభుత్వం కల్పిస్తున్న జీవిత బీమా మరియు ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి పాల్గొన్నారు. ముందుగా శ్రీనిధి జోనల్ మేనేజర్ పి శ్రీనివాసరావు శ్రీనిధి రుణాలపై బీమా నమోదు చేసుకోవాలి, భీమా నమోదుకు కావలసిన పత్రాలు, భీమ అనుమతులు తదితర వివరాలను సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీనిధి మహిళా సంఘాలకు ఇచ్చే రుణాల పై బీమా సౌకర్యాన్ని కల్పించడం ఉపయోగకరమని అన్నారు. రుణాలు తీసుకున్న మహిళలకు ఏదైనా కారణములు చేత చనిపోయినట్లయితే వారు తీసుకున్న రుణాలు ఇప్పటివరకు బ్యాంకు వారు వారి కుటుంబ సభ్యుల నుండి వసూలు చేసేవారని, దీని ద్వారా కుటుంబ సభ్యుల మీద ఆర్థిక భారం పడేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకం ద్వారా ఆ రుణం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. భీమా ద్వారా మహిళల కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది అన్నారు. దీనిపై అన్ని మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు భీమాను తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహిళా సంఘాల కు కౌజు పిట్టల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం వంటి వాటిపై గ్రూపులుగా విభజించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఐటిఐ విద్యార్థుల ద్వారా కౌజు పిట్టల పెంపకానికి, తేనెటీగల పెంపకానికి అవసరమైన సామాగ్రి తయారు చేయవచ్చు అని తెలిపారు. మహిళా శక్తి యూనిట్లు బాతులు పెంపకం పై దిష్టి సారించాలని దాని ద్వారా అధిక ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలో మునగస్వాగు ద్వారా వచ్చే మునగకాయలను మహిళా సంఘాలు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్ వంటి నగరాల్లో అమ్మడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసే ప్రతి వస్తువులు అమ్మకం కోసం ప్యాకింగ్ మరియు మహిళా సంఘం యొక్క లోగో ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఆర్ డి ఓ బి నీలయ్య, , లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

■ బాల బాలికల టీం ఛాంపియన్షిప్ హైదరాబాద్







**కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. టీం ఛాంపియన్షిప్ మరియు వ్యక్తిగత అంశాలలో జరిగిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టీం ఛాంపియన్షిప్ విభాగంలో హైదరాబాద్ బాలబాలికల జట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచి టీం ఛాంపియన్లుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి బాలబాలికల జట్లు నిలవగా బాలికల టీం ఛాంపియన్షిప్ లో తృతీయ స్థానాన్ని ఆతిద్య ఖమ్మం జట్టు నిలువగా, బాలుర విభాగంలో టీం ఛాంపియన్షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది. వ్యక్తిగత బాలుర సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్ దేవ్ ప్రథమ స్థానం సాధించగా తరుణ్ ద్వితీయ స్థానం సాధించాడు తృతీయ స్థానాన్ని రంగారెడ్డి కి చెందిన అరూష్ రెడ్డి సాధించాడు. బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన శశిరిత ప్రథమ శ్రేష్టా రెడ్డి ద్వితీయ చైత్రారెడ్డి ద్వితీయ స్థానం సాధించారు సోమవారం రాత్రి జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరా చారి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజుల, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన బాల బాలికల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్దేవ్,తరుణ్, దేవాన్ను సింగ్, రిషబ్ సింగ్ రంగారెడ్డికి చెందిన ఆరుష్ రెడ్డి... స్టాండ్ బైలుగా కార్తీక్ తేజ రంగారెడ్డి పి జ్వలిత్ ఖమ్మం ఎంపికయ్యారు.  బాలికల విభాగంలో హైదరాబాద్కు చెందిన డి సుశ్రీత, సి శ్రేష్ట రెడ్డి, డి చైతరారెడ్డిలు ఎంపికవగా వై అవని రెడ్డి కరీంనగర్ సంగారెడ్డికి చెందిన సిరి చందన ఎంపికౌగా స్టాండ్ బైలుగా ఖమ్మం కు చెందిన నవ్య శ్రీ, ధరణి లు ఎంపికయ్యారు

# ధాన్యం అన్ని రకాలకు బోనస్ ఇవ్వాలి

**కారేపల్లి,నవభూమి, నవంబర్4 :** రైతు పండిరచిన అన్ని రకాల ధాన్యంకు ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈసందర్బంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లలో కేవలం గింజ పరిమాణం అనుసరించి బోనస్ ఇస్తానని చెప్పటం సరికాదన్నారు. దీంతో రైతుకు బోనస్ అందే అవకాశం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం సూచించే రకాలకు బహిరంగ మార్కెటులో అధిక ధర అధికంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే పైకం రైతు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. బ్యాంకు ఖాతాలలో జమ అయిన ధాన్యం, పత్తి అమ్మకం పైకాన్ని బ్యాంకర్లు అప్పు లో జమ చేసుకుంటున్నాయని దానిని నియంత్రించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో, ఉచిత అన్న ప్రసాద వితరణ



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 4 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో దాతలు గద్దె వెంకటేశ్వరరావు సతీమణి కుటుంబమ్మ పేరున వారి కుటుంబ సభ్యులు సోమవారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న దానం నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా నెల రోజుల పాటు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం ప్రతి రోజూ నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు.సోమవారం గద్దె వెంకటేశ్వరరావు వారి సతీమణి కుటుంబమ్మ పేరున వారి కుమారులు, కోడళ్ళు,మనవళ్ళు,మనుమరాండ్లు అన్నదాన కార్య క్రమం నిర్వహించారని తెలిపారు.దాతలుఎవరైనా ఉంటే ప్రతి రోజూ వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నదానం చేయదలచు కున్న భక్తులు తమని సంప్రదించాలని సేవా సమితి సభ్యులు తెలిపారు.ప్రతి రోజూ దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తూ న్నామని అన్నం పరబ్రహ్మ స్వరూపంఅని,అన్నదానం చేయటం వలన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారిపై వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్,కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి, కోశాధికారి వీరమాచనేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరు విష్ణుమూర్తి, కాకుమాను లీలాకృష్ణ, శ్రీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు ఖరీఫ్ రుణాలు అందించిన సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 4 :** మండల పరిధిలోని పెద్ద గోపవరం సొసైటీ పరిధిలోని రైతులకు సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, బ్యాంక్ మేనేజర్ దివ్య లు సోమవారం ఖరీఫ్ రుణాలను అందించారు. సొసైటీ పరిధిలోని గ్రామాల కొత్త రైతులు 29 మందికి 28 లక్షల 60 వేల రూపాయలు ఎర్రుపాలెం సహకార బ్యాంకు నందు జరిగిన కార్యక్రమంలో అందజేశారు.చైర్మన్ అక్కిరెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరానికి రుణమాఫీ పొందిన రైతులకు,సొసైటీ లోని పాత సభ్యులకు ఇప్పటికే రుణాలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సుధాకర్,సీఈఓ వీరారెడ్డి,సుధాకర్, క్యాషియర్ జానీ,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోండి

■ కలెక్టర్ జితేష్ పాటిల్





**కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నివాసం ఉంటున్న వికలాంగుడైన ఆగుళ్ళ మల్లేశం లోగడ వికలాంగుల కోటా కింద ప్రభుత్వం వారు టెలిఫోన్ బూత్ మంజూరు చేశారని, రాను రాను సెల్ ఫోన్ వాడకం పెరగడంతో టెలిఫోన్ బూత్ నడవక పూర్తిగా మూసివేయడం జరిగిందని, అదే ప్రదేశంలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని, రైతు బజార్ నూతన నిర్మాణంలో భాగంగా నా యొక్క డబ్బాను పూర్తిగా తొలగించడం వల్ల రోడ్డును పడ్డానని, కావున దయ తలచి నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయంలో ఒక గదిని కేటాయించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గట్టాయిగూడెం ఏడవ వార్డు లో నివాసం ఉంటున్న కాల్వ సూర్యకాంతమ్మ %ఐ/శీ% పట్టాభిక్షం సర్వేనెంబర్ 712/అ/నాలో 12 ఎకరాల 26 కుంటల సొంత పొలం ఉన్నదని, ఆ పొలంలో మున్సిపల్ అధికారులు రోడ్డు శాంక్షన్ అయినదని, సొంత స్థలంలో గవర్నమెంట్ రోడ్డు వేయడం పై తగు చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ పాల్వంచకు ఎండార్స్ చేశారు.

ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామం లో నివసిస్తున్న వడ్లకొండ బిక్షం తండ్రి రామయ్య తనకు మూడు ఎకరాల పోడు భూమి ఉన్నదని దానిని గత 56 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తన పెద్ద కుమారుడు భార్య చనిపోవడం వల్ల గత ఎనిమిది నెలల నుండి సాగు చేయడం లేదని, దానిని అదునుగా చేసుకొని ఫారెస్ట్ అధికారులు తమ భూమినిస్వాధీనం చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని చేసుకున్న దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు.

బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీరాముల సక్కుబాయి భర్త వీరస్వామి తను కూలీనాలీ చేసుకుని సారపాక సుందరయ్య నగర్ కాలనీలో 3.48 సెంట్లు ఇంటి స్థలం కొనుగోలు చేసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పథకం కింద తమను చేర్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ డిపార్ట్మెంట్ కు ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో వారు విధులకు హాజరు కాకపోవడం వలన గ్రామపంచాయతీలో పాఠశాలలు మరియు హాస్పిటల్స్ వద్ద దుర్వాసన రావడంతో విద్యార్థులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారని భారతీయ గౌడ బంజారా పోరాట సమితి వారు చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి నివేదిక సమర్పించాలని జూలూరుపాడు ఎంపీడీవో నీ ఆదేశించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక మాసం పూజలు

■ సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**ఏర్రుపాలెం,నవభూమి, నవంబర్ 4 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు సోమవారం కార్తీక మాసం ప్రత్యేక పూజలు,సామూ హికసత్యనారాయణస్వామి వ్రతములు ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం తొలి సోమవారం రావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి దీపాలను వెలిగించి పూజలలో పాల్గొన్నారు. భక్తులు శివునికి ప్రత్యేక అర్చనలునిర్వహించారు. శ్రీనివాస్ శర్మమాట్లాడుతూ కార్తీక మాసం పరమ పవిత్రమైనదని ఒక్కో మాసంలో ఒక్కో దేవతకు ప్రత్యేకత ఉంటుందన్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, దీపోత్సవములు ప్రతి సోమవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించడం జరుగుతున్నదనితెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయము నందు సామూహిక సత్యనారా యణస్వామి వ్రతములు నిర్వహించటం జరిగింద న్నారు.ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము నందు గ్రామస్తుల తో పాటుగా దేవాలయము చుట్టుపక్కల గ్రామముల నుండి 20మంది దంప తులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారని తెలిపారు. ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు కార్తీక మాసంలోని నాలుగు సోమవారములు,రెండు ఏకాదశులు మరియు పౌర్ణమి రోజు నిర్వహించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, శివాలయం అర్చుకులు ఎం వెంకట రమణ,రాజీవ్ రాజు, రఘురామకృష్ణశాస్త్రి,చక్రధర్,వేద పండితులు, అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన బలరాం నాయక్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్4:** సోమవారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్

## పశువుల కొమ్ములకు రేడియం స్టికరింగ్ వేయించిన పోలీసులు



**జూలూరుపాడు, నవంబర్ 04 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో రోడ్ల మీద పశువులను ఇష్టానుసారంగా వదిలేయడం వలన రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. కొన్ని సందర్భాలలో రాత్రి వేళ పశువులు కనిపించక అకస్మాత్తుగా ఢీ కొట్టడం వలన వాహనదారులు,పశువులు గాయాల పాలవుతున్నాయి.ఒక్కోసారి వాహనదారులు చనిపోవడం జరుగుతుంది.అదే విధంగా పెద్ద వాహనాలు ఢీ కొట్టడంతో పశువులు కూడా చనిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిని పరిశీలించిన స్థానిక పోలీసులు సి ఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మూగజీవాల ప్రాణాలు కాపాడాలనే సదుద్దేశ్యంతో సంకల్పము తీసుకున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు పైకి వచ్చే పశువులు వాహన దారులకు కనిపించే విధంగా పశువులకు రేడియం స్టిక్కర్స్ అతికించే కార్యక్రమం నిర్వహించారు.అదే సందర్భంలో పశువుల యజమానులు రేడియం పెయింటింగ్, స్టిక్కర్ అతికించుకోవాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రి వేళల్లో పశువులను రోడ్డు మీద వదలకూడదని ఎవరైనా రోడ్డు మీద పశువులను వదిలి వాటి వల్ల వాహనదారులకు ప్రమాదం జరిగినట్లైతే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో యస్ ఐ రాణా ప్రతాప్, హెడ్ కానిస్టేబుల్ దయానంద్,సిబ్బంది పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్స్ పతకాల వేటలో దూసుకుపోతున్న బేబీ ఇష్టారెడ్డి

### అత్యంత చిన్న వయసు పిల్లల్ని మంచి ప్రాక్టీస్ ద్వారా స్వర్ణ విజేతలుగా నిలబెడుతున్న నేషనల్ కోచ్ డా. కె విజయ్ పాల్ రెడ్డి

**హైదరాబాద్ 03, నవంబర్ (నవభూమి):** ఇటీవల నగరంలోని మియాపూర్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్ మీట్ లో అండర్ -10 బాలికల విభాగంలో సీఎఎల్ (9 సంవత్సరాల) సరిత, ఎస్ విట్టల్ రెడ్డి ల కుమార్తె ఇష్టా రెడ్డి పాల్గొని స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకున్నారు. ఇష్టారెడ్డి మియాపూర్ లోని రాష్ట్రస్థాయి మీట్ లో పాల్గొన్న భీమ్ విభాగాలలో గోల్డ్ మెడల్, ఫ్లోర్ విభాగంలో సిల్వర్ సాధించారు. గత మూడేళ్లుగా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న ఇస్తా రెడ్డి ఇప్పటికే ఫ్లోర్ విభాగంలో ఒక గోల్డ్, మూడు సిల్వర్ మెడల్స్, టేబుల్ వాల్ట్ విభాగంలో ఒక సిల్వర్ మెడల్, టోటల్ భీమ్ మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని మొత్తం 8 పథకాలతో చక్కని ప్రాక్టీస్ తో, కోచ్ విజయపాల్ రెడ్డి క్రమశిక్షణతో రాటుదేలి విజేతగా నిలిచారు. . తల్లిదండ్రులు సరిత, విట్టల్ రెడ్డి ఈ సందర్భంగా తమ కుమార్తె చిన్న వయసులోనే జిమ్నాస్టిక్స్ లో ఇన్ని బంగారు పతకాల పంట పండించడానికి కారణం చక్కని తర్ఫీదును అందజేసిన జిమ్నాస్టిక్స్ నేషనల్ కోచ్, వి.జే జిమ్నాస్టిక్స్, కోచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత ఈసం శంకర్







**గుండాల నవంబర్ 4 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గుండాల సెంటర్ లో అమరవీరుల వారోత్సవ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ మాస్ లైన్ ఆఫీస్ నుండి బయలుదేరి కొత్త గుంపు, గుండాల మెయిన్ రోడ్డు మీదుగా అమరుడు కామ్రేడ్ బాటన్న స్థూపం వద్ద నివాళులర్పించి, మాస్ లైన్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన రెడీమేడ్ స్థూపం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కొమరం శాంతయ్య అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన అమరవీరుల వారోత్సవ సభలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం లు మాట్లాడుతూ భారత విప్లవద్యమంలో 1969 నుండి నేటి వరకు పోట్ల రామనర్సయ్య, జేసిఎస్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య, రంగవల్లి, మారోజు వీరన్న, లింగన్న, కాచనపల్లి అమరవీరులు, ముస్మి అమరవీరులు, రోల్లగడ్డ వద్ద మురళి లాంటి అనేకమంది విప్లవ వీరులు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేయబడ్డారని, డీవీకే, రవన్న, బాటన్న, కొండన్న, ముక్తార్ పాషా, చంద్రశేఖర్, దొరన్న లాంటి వారు అనేకమంది అనారోగ్యంతో మరణించారని అన్నారు. వీరే కాకుండా భారత విప్లవోద్యమంలో ఇంకా అనేకమంది ఉన్నత చదువులను, సుఖవంతమైన జీవితాలను వదిలిపెట్టి భూమి, భుక్తి,విముక్తికై జరిగిన పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలను సమ సమాజ స్థాపనకై త్యాగం చేశారని కొనియాడారు. అమరవీరులు మనకందించిన స్ఫూర్తితో వారు ఆశించిన నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కొరకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారన్నారు. ఈనెల 8వ తారీఖున ఇల్లందు పట్టణంలో జరిగే అమరవీరుల వారోత్సవ బహిరంగ సభకు గుండాల మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ మండల నాయకులు కోడూరి జగన్, సనప కుమార్, తెల్లం రాజు ఈసం సింగన్న, దుగ్గి రాంబాబు, ఈసం కృష్ణ, పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ ఆజాద్, పూనెం మంగయ్య, కల్తి రామన్న, ధనసరి సమ్మయ్య, కల్తి సుదర్శన్, మోకాళ్ళ పాపయ్య, వూకె శ్రావణ్, పూనెం సాంబశివరావు, జబ్బ గణేష్, ధారావత్ ఆల్యా, జాటోత్ గణేష్, ఊకే వెంకన్న, ఈసం లక్ష్మీనారాయణ, మాచర్ల కోటి, ఉప్పు మహేష్, నూ నావత్ శంకర్, పూనెం సుధాకర్, మొక్క నరీ, పూనెం జోగయ్య, వాగబోయిన మోహన్ రావు, మోకాళ్ళ పోతయ్య, వాగబోయిన జగ్గారావు, ఎట్టి నర్సయ్య, ఈసం శ్రావణ్, చింత సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- జిల్లారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలి: జిల్లా కలెక్టర్







**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 4 :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ధాన్య కేంద్రాలకు ధాన్యం రావడం మొదలైందని, అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా లేని విధంగా సన్న రకాల ప్రోత్సాహానికి రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ప్రక్క రాష్ట్రాల నుండి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. అధికారులు కేంద్రాల తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రిజిష్టర్ తనిఖీలు చేయాలని, రైతు స్థానికులా అన్నది చూడాలని ఆయన అన్నారు. టార్పాలిన్లు వచ్చాయా, సరిపోను ఉన్నాయా అన్నది చూడాలన్నారు. ఎంతమంది రైతులు ఆ కేంద్రానికి ట్యాగ్ చేసింది చూసి, ఆ సంఖ్యకు 10 శాతం టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని, కొనుగోలు సమస్యలు, ఫిర్యాదులకు ఈ నెంబర్ కి కాల్ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం 24 గంటల్లోగా రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడ రవాణా లో ఇబ్బంది ఎదురైనా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని, రవాణా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్య సేకరణ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు ఏ దశలోనూ అలక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సేకరణ సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచిన దానిపై టిజిపిఏ హర్షం



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 4 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో మెస్, కాస్మటిక్ చార్జీలు పెంచినందుకు గురుకుల పాఠశాలలోసోమవారం జరిగిన కార్యక్రమంలో మండల టీజీపీఏ పేరెంట్స్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ, ఎర్రుపాలెం మండల కమిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్లో మెస్ ఛార్జీలు పెంచిన సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోటా లోకేష్ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 15 సంవత్సరాల నుండి గురుకులలో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు ఖమ్మం జిల్లా కమిటీ, ఎర్రుపాలెం కమిటీ తరఫు నుంచి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు గుడేటిబాబురావు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్ల మందల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టి బాబు,జిల్లా ఉపాధ్యక్షులు,పోతుల సుదర్శన్,ముత్యాల రాజు,జిల్లా సహాయ కార్యదర్శి చప్పడి అనూష వెంకట్రావు,జిల్లా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్, జిల్లా ఆర్గనైజర్ దర్శి కిరణ్ కుమార్,చాపలమడుగు కోటేశ్వరరావు,మధిర మండలం అధ్యక్షులు రాము,ఎర్రుపాలెం కమిటీ సభ్యులు సగుర్తి మోహన్ రావు,ముల్లంగి పూర్ణిమ, ఇనపనూరి నాగేశ్వరావు, ఇనపనూరి రవి,ముల్లంగి లాజర్,సగ్గుర్తి ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ పాలనలో స్వాతంత్రం కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు గ్రంథాలయాల ఏర్పాటు

**మెదక్ ప్రతినిధి నవభూమి-** స్వాతంత్ర పోరాటం లో ప్రజలను చైతన్య పరచడం కోసం విద్యావంతులు గ్రంథాలయలను ఏర్పాటు చేశారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలనువిద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్ర సాధనకు, స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారన్నారు. గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలుఅందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,తో పాటు నాయకులు ఉన్నారు.

# చెల్లెమ్మా, టీ స్టాల్ మంచిగా నడుస్తుందా...?

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు వ్యాపార రంగంలో రాణించి మహిళా శక్తి బ్రాండ్‌గా నిలవాలి
- మహిళలకు ఇందిర మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.. జిల్లా కలెక్టర్











**ఖమ్మం భూమి బ్యూరో, నవంబర్ 4:** మహిళలు ఆసక్తి ఉన్న రంగంలో అర్థికంగా రాణించాలని, ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ నిర్వాహకురాలను చెల్లెమ్మా చాయ్ సెంటర్ మంచిగా నడుస్తుందా? వ్యాపారం అనుకూలంగా ఉందా అని అప్యాయంగా అడిగారు. కలెక్టరేట్ బస్ స్టాప లోనే టీ స్టాల్ ఉందిగదా గిరాకి వస్తుందా అని ఆరాతీసారు. చెల్లెమ్మ టీ పెట్టమ్మ అంటూ కలెక్టర్ చాయ్ ని సేవించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించే అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతినిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. చేయూత ఇచ్చే భాద్యత మాది.. మీ తలరాతలు మార్చుకునే శక్తి మీదని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నమని తెలిపారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అతివలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నామని, గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణను వివరించారు. సుదీర్ఘకాలంగా మహిళాభ్యున్నతికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నిలదొక్కుకునే విధంగా చేయాలనేదే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధికారులు తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని స్వయం సహాయక గ్రూపుల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా ఇంట్లో ఉండి ఏదైనా వ్యాపారం చేసుకోసి స్వయం ఉపాధిని పొందవచ్చు అన్నారు. ఒంటరిగా వ్యాపారాలు చేయలేని మహిళలు గ్రూపులుగా కూడా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని వారికి చిన్నగా చేయూత ఇస్తే, ఇక వారు వెనక్కి తిరిగి చూసుకోకుండా అనుకున్నది సాధిస్తారని చెప్పారు. మహిళాలు ఆర్థికంగా ఎదిగి, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** పేదల రాజ్యం కోసం సాగిన మహోతర విప్లవ పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు లో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) ఆధ్వర్యంలో జిల్లాలోని అనే గ్రామాల్లో సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో ఉన్న అమరుడు రంగదాసు స్థూపంపై జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ జిల్లా సహా కార్యదర్శి కొత్తపల్లి రవి, ముంజు వీరన్న, కే సముద్రం సంయుక్త మండలాల కార్యదర్శియాకయ్య, డివిజన్ నాయకులు పల్లెల పాపారావు, జక్కుల యాకయ్య, ఆవుల కట్టయ్య, సెగ్గం యాకయ్య, కందాల రంగయ్య, నేరెళ్ల బలరాం, బొమ్మగాని ఎల్లయ్య, కొమురయ్యతదితరులు పాల్గొన్నారు,అదేవిధంగా బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపాలైన కాచన పెల్లి అమరవీరుల స్థూపం నైజాం రజాకార్ల చేతిలో అమరులైన బండ్లకుంట అమరవీరుల స్థూపం పై తుడుం రామయ్య స్తూపాలపై ఉమ్మ గాని సత్యం జక్కుల యాకయ్య పూజలు లచ్చయలు జండాలు ఎగురవేయగా ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) డివిజన్ కార్యదర్శి లిజగ్గన్నలి మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలి మాట్లాడుతూ భూమి కావాలని పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పాడాలని లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాదిమంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిన బునాలని పిలుపునిచ్చారు అలానే దేశంలో మోడీ ప్రభుత్వం బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం దేశ ప్రజల సార్వభౌమత్వాన్ని దేశ సర్వ సంపదలను అప్పుల పాలు చేశారని అన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే అనిరుధ్ విదేశీ పర్యటన

## పర్యాటక శాఖ మంత్రివర్యులు కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేల లండన్ పర్యటన



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఈనెల 5, 6, 7 తేదీల్లో లండన్ లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో ఏర్పాటు చేరిన కార్యక్రమంలో పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా టూరిజం శాఖ నేతృత్వంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో లండన్ లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో తెలంగాణ ప్రభుత్వం తరపున పాల్గొనేందుకు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు కృష్ణారావు నేతృత్వంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన పలువురు ఎమ్మెల్యే లు, టూరిజం శాఖ అధికారులతో కలిసి ఈరోజు ఉదయం లండన్ పర్యటనకు బయలుదేరడం జరిగింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం, పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా వారి %ఖఖ% పర్యటన సాగనుంది. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద తెలిసేలా పర్యాటక శాఖ అక్కడ ఓ స్టాల్ ని ఏర్పాటు చేయనుంది. ఈ టూరిజం ఎక్స్ పోలో సుమారు 100పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు.

# కుల గణన సర్వేలో లంబాడీల మాతృభాషను నమోదు చేయించుకోవాలి

## రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఆదివాసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గోపాల్ నాయక్ పిలుపు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో లంబాడి గిరిజన సోదరులు తమ మాతృభాష అయినటువంటి గోర్ బోలి భాషని నమోదు చేయించుకోవాలని రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఆదివాసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గోపాల్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సర్వేలో సీరియల్ నెంబర్ 10లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉందని, సిరియల్ నెంబర్ 10 అందులో 4వ నెంబర్ లంబాడి/బంజారా భాష (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కచ్చితంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. రాబోయే రోజుల్లో గోర్ బొలిలి లంబాడి/బంజారా మాతృభాష అయిన గోర్ బోలి భాషని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మన మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి/బంజారా భాష గోర్ బోలిని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. లంబాడి /బంజారా భాష గోర్ బోలినే ప్రాధాన్యతగా ఉంటది కనుక మీ భాష బోర్బోలిని ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణకాల అధికారికి మాతృభాష లంబాడి/బంజారా భాష గోర్ బోలి అని స్పష్టంగా తెలిపే రాయించుకోవాలని గోపాల్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇంటింటి సర్వేలో ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వవద్దు
- ఇంటింటి సర్వే నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 4 :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామన్నారు. 3654 ఇబి లుగా చేపట్టి, 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్వైజర్ల, 5 గురు నియోజకవర్గ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపర్వైజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా నియమించామన్నారు. ఖమ్మం కు డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సత్తుపల్లి కి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు లను నియయించినట్లు ఆయన అన్నారు. ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75 పప్రశ్నలు ఉన్నట్లు, ఒక ఇంటి సర్వేకు 30 నిమిషాల సమయం, రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఒక్కో సర్వేయర్ కు 150 ఇండ్లు కేటాయించామన్నారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, 15 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని, వీరిని మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ, పర్యవేక్షణ చేస్తూ, వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి
- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి
- ఉపాధ్యక్షుడు గుమ్మడి నరసయ్య డిమాండ్




**పాల్వంచ / కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి, ఉపాధ్యాక్షుడు గుమ్మడి నరసయ్య డిమాండ్ చేసారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్-లైన్ పార్టీ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పై ప్రదర్శన, ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టరేట్లో డిమాండ్ల తో కూడిన మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి ఉపాధ్యాక్షుడు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు పండిస్తే, ఆ పంటలు చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వాలు రైతాంగ పంటలను నేరుగా కొనుగోలు చేయకపోవడం వలన తీవ్రంగా నష్టపోయి దళారుల మోసాలకు గురై కనీసం పంట పెట్టుబడి కూడా తీరక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడుతున్నదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు తింటానికి తిండి లేక అర్ధాకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకుల విధానాలే కారణమన్నారు. ఒక పక్క మంత్రులు, ఎమ్మెల్యేలు సీసీ కేంద్రాల వద్ద లేదా కొన్ని సభలలో రైతులను ఆదుకుంటామని, ప్రతి గింజ కొనుగోలు చేస్తామని, రైతుల కోసమే తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రగల్బాలు పలుకుతూ, ఆచరణలో దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రైతులను హరిగోస పెడుతున్నారని దుయ్యబట్టారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిటీ సిఫారసుల సూచనల ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, పత్తి క్వింటాకు రూ.18,500లు, వరి క్వింటాకు రూ.3500 లు మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు క్వింటాకు 35 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతుల పంటలు, అకాల వర్షాలు, తుఫానుల వల్ల పాడవకుండా, ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ప్రతి పంచాయతీ పరిధిలో ఒక దాన్యం గోడౌన్ ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ పరదాలు ఇవ్వాలని, 58 సంవత్సరాలు నిండిన ప్రతి పేద రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ధాన్యం కొనుగోలులో దళారీ వ్యాపారులను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ ,జిల్లా నాయకులు నూపా భాస్కర్, కల్లూరు కిషోర్, బుర్ర వెంకన్న, భాణోత్ ధర్మ, నకిరెకంటి నాగేశ్వరావు, నిమ్మల రాంబాబు, ఎదులాపురం గోపాలరావు, వీరబాబు, జెర్పుల సుందర్, దాసరి సాయి, వీర బ్రహ్మాచారి, రామ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవభూమి

www.epaper.navabhoomi.in

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం,నవభూమి బ్యూరో,నవంబర్ 4:** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్ హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెం. 571లో గల ఇంటి నెం. 5-12/1 కోల్పోయినట్లు, సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి, మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన ఎస్. రమ్యశ్రీ, తనకు వికలాంగుల పింఛన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చేయూత డిపిఎం కు రాస్తూ పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం బోటిమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కల్లూరు మండలం రెవెన్యూ పంచాయితీ సంగారెడ్డి చెరువు ఆయకట్టు లో 1.08 ఎకరాల భూమిలో 0.5 ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నట్లు, విచారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసీల్దార్ కు రాస్తు చట్టప్రకారం తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు పూర్తి వేతనాలు చెల్లించకపోతే సమ్మెకైనా సిద్ధమే

■ ప్రభుత్వం మాట తప్పినందుకే పోరాటం

■ సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి









**పాల్వంచ / కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్లుగా అప్ గ్రేడ్ అయి, ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్ల విషయంలో పూర్తి జీతాలు అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పినందు వలనే పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే సమ్మె చేయటానికి కూడా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సిద్ధమేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమోషన్ పొందిన అంగన్వాడి టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని హెల్పర్ పోస్ట్ లను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి మాట్లాడుతూ సమస్యను పరిష్కారం చేయకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి దృష్టికి, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు సమస్యను తీసుకెళ్లిన వారికి చీమకుట్టినట్టైనా లేదని పేర్కొన్నారు. 66 ఆర్థిక శాఖలో అప్డేట్ కాలేదని సమాధానం చెబుతున్న అధికారులు ఆర్థిక శాఖ ఏమైనా ఆకాశంలో ఉందా? లేక పక్క దేశంలో ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సచివాలయంలోనే ఆర్థిక శాఖ ఉందని అదే సచివాలయంలో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉంటున్నారని తాముండే చోట ఉన్న ఆర్థిక శాఖ తోటి సంప్రదించి సమస్యను పరిష్కారం చేయటానికి పది నెలలు సమయం ఎందుకు పడుతుందో మంత్రి సమాధానం చెప్పాలని సిఐటియు డిమాండ్ చేసింది. అబద్ధాలను, కుంటి సాకులను వెతుకుతూ 10 నెలలుగా అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు .ఇప్పటికైనా మోసకారి మాటలు కట్టిపెట్టి అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతాలు చెల్లించాలని, హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒ వైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఐసిడిఎస్ ను బలహీన పరచాలని, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని రాష్ట్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని సిఐటియు విమర్శించింది. ఐసిడిఎస్ బలహీనపరచటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే రకమైన వైఖరిని అనుసరిస్తున్నాయని సిఐటియు పేర్కొన్నది. కేంద్రం ఐసిడిఎస్ కు బడ్జెట్ కోత పెడుతుంటే రాష్ట్ర ప్రభుత్వము గాని, రాష్ట్రంలోని ఎంపీలు గాని ఎందుకు నోరు మెదప లేదని ప్రశ్నించారు. ఐసిడిఎస్ కు నష్టం కలిగించే విధంగా ఎటువంటి విధివిధానాలు రూపొందించకుండానే క్రచ్ సెంటర్ల ఏర్పాటు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లు హెల్పర్లను భయాందోళన గురిచేస్తుందని సిఐటియు పేర్కొన్నది. పది నెలల కాలంలో ఐసిడిఎస్ లో నెలకొన్న ఏ ఒక్క సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన రీతిలో స్పందించకపోతే, తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. హెల్పర్లు లేని అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. కాళీ పోస్టులు భర్తీ చేయాలని అందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. హెల్పర్లు లేకుండా బిఎల్ఓ డ్యూటీ కేటాయించబడిన అంగన్వాడీ టీచర్ల జాబితాను మండలాల వారీగా అందజేస్తే సంబంధిత మండలాల తాహాశీల్ దార్ తో మాట్లాడి వారికి బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, సూరమ్మ, జిల్లా కమిటీ సభ్యులు భాను, సావిత్రి, లక్ష్మి దుర్గ, చంద్రకళ, రమణ, జ్యోతి తదితరులు